RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

*The Pride of Telugu national daily*



**Wanted Reporters**

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ  శనివారం 19- 9- 2026  సంపుటి : 6  సంచిక : 222  ఎడిటర్ : ఆనంద్ రావు  పేజీలు : 8  వెల : 3-00

## పోలవరం ఎత్తు విషయంలో దుష్ప్రచారం

- గత ప్రభుత్వ పాపాలను కూటమి ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం
- ప్రశ్నార్థకమైన పోలవరంను, పూర్తవుతుందనే భరోసా కల్పించాం
- పూర్తిస్థాయిలోనే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల




## రేవంత్..ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పు!

- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలంటూ ఇన్నాళ్లూ అసత్య ఆరోపణలు చేశావ్
- ఇప్పుడు 67 ఎకరాలేనని చెప్పావ్
- ప్రజల ముందు దోషిగా నిలబడ్డావ్
- మా నేతల భూముల్లోకి హద్దులు దాటి వస్తే ప్రతిఘటన తప్పదు
- మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్




# రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక




- దానంపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆరు నెలల్లో పోరు
- ఈ తరహా అనర్హత వేటు తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారి
- పశ్చిమ బెంగాల్ ముకుల్‌రాయ్ ఉదంతంతో పోలిక
- తర్వాతి వంతు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలదేనా?
- ఎనిమిది మంది మెడపై వేలాడుతున్న 'అనర్హత' కత్తి

హైదరాబాద్, **అభ్యుదయం**

రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక ఖాయమైంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్టు హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర శాసనసభ కార్యదర్శికి కూడా సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ఉపఎన్నిక

మిగతా 2లో

## ప్రపంచంలో సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా వ్యవసాయానికి, రైతులకు ప్రత్యామ్నాయం గమనం

- సాంకేతికత ఎంత పెరిగినా సాగుకు, రైతుకు ప్రత్యామ్నాయం లేదు..
- ఆహార భద్రత, రైతుల ఆదాయం పెంపే కేంద్రం లక్ష్యాలు
- ఉద్యాన పంటలకు దక్షిణాది రాష్ట్రాల్లో అపార అవకాశాలు
- దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వ్యవసాయ సదస్సులో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్



హైదరాబాద్, **అభ్యుదయం**

ప్రపంచంలో సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా వ్యవసాయానికి, రైతులకు ప్రత్యామ్నాయం కాలేవని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. రొట్టెలు యంత్రంతో చేసినా.. గోధుమలు పండించాల్సింది రైతులేనని, అందుకు వ్యవసాయం చేయాల్సిందేనని తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వ్యవసాయ సదస్సు నిర్వహించారు. ఇందులో కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరితోపాటు తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళం, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల

మిగతా 2లో

## 300 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అబద్ధం

- నిరూపిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామాకు సిద్ధం
- లేదంటే సీఎం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారా?
- భూమి కొనుగోలులో ఏ చిన్న తప్పూ చేయలేదు: హరీశ్



సిద్దిపేట,**అభ్యుదయం**

"సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌజ్ వద్ద 300 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేం అందరం రాజీనామా చేస్తాం. కబ్జా చేయలేదని రుజువైతే సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తారా?" అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు సవాల్ చేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యల

మిగతా 2లో

# విద్యుత్తు కోతలపై సభలో సమరం

- అధికార పార్టీ సభ్యుల నుంచీ విమర్శలు
- ఐదారుగంటలే కరెంట్ సరఫరా
- సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం: ఏలేటి, కూనంనేని



హైదరాబాద్, **అభ్యుదయం**

విద్యుత్తు కోతలు.. వ్యవసాయ విద్యుత్తుకు కరెంట్ అందకపోవడంపై రాష్ట్ర అసెంబ్లీ హీటెక్కింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలువురు ఎమ్మెల్యేలు గళమెత్తారు. శుక్రవారం జీరో అవర్‌లో విద్యుత్తు కోతలను ప్రస్తావించారు. ప్రతిపక్ష సభ్యులకు అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం తోడయ్యారు. వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇవ్వడంలేదని ఆరోపించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రస్తావించారు.

రైతులు ఆందోళనకు దిగుతున్నారని, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు అందించాలని డిమాండ్ చేశారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

మిగతా 2లో

## భారత నౌకను ఢీకొన్న పాక్ నౌక..

- ఇండియా-పాకిస్తాన్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఆర్టికల్ 10ని ఉల్లంఘించడమే.
- పాక్ ప్రభుత్వ తీరుపై ఇండియా ఆగ్రహం




అమరావతి, **అభ్యుదయం**

భారత యుద్ధ నౌకను ఇటీవల పాక్ నౌక ఢీకొన్న సంగతి తెలిసిందే. ఈ నెల 15, సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఈ విషయంలో పాక్ ప్రభుత్వం స్పందించిన తీరుపై ఇండియా ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈ అంశంపై శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పాక్ స్పందించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

# రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక

అనివార్యమైంది. ఉభయ రాష్ట్రాల చరిత్రలో ఈ విధంగా అనర్హత వేటు పడ్డ తొలి ఎమ్మెల్యేగా దానం నాగేందర్ నిలిచారు.
కులం తప్పుగా పేర్కొన్నారని, విప్ ఉల్లంఘించారని వంటి కారణాలతో గతంలో కొందరిపై అనర్హత వేటు పడినప్పటికీ పార్టీ మారిన కారణంగా అనర్హతకు గురైంది మాత్రం దానం నాగేందరే కావడం గమనార్హం. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు, న్యాయస్థానాలకు దానం నాగేందర్ కేసు ఒక మార్గదర్శకంగా నిలవనున్నది. గడిచిన మూడేండ్లలో రాష్ట్రంలో రెండు శాసనసభ స్థానాలకు ఎన్నికలు జరుగగా ఇప్పుడు మూడో స్థానానికి ఉపఎన్నిక జరుగనున్నది. గతంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రత్యేక సందర్భాల్లో తప్ప ఎన్నడూ ఇంత తక్కువ వ్యవధిలో మూడు అసెంబ్లీ స్థానాలకు ఈ తరహాలో ఎన్నికలు జరుగలేదు. +వశీస్త్రతీఖుజూప్త్రఅఎ =వటవతీవఅఎవ
పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్‌లతోపాటే ఎన్నిక!

హైకోర్టు తీర్పు ఎన్నికల సంఘానికి చేరిన తరువాత ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉప ఎన్నిక తేదీపై నిర్ణయం తీసుకుంటారు. అక్టోబర్ ఆరో తేదీన తమిళనాడు, బెంగాల్, పుదుచ్చేరి, అస్సాంలలో ఖాళీ అయిన పలు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత ఐదు రాష్ట్రాలు.. పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్ర శాసనసభల ఎన్నికలు 2027 ఫిబ్రవరిలోపు జరుగనున్నాయి. ఖైరతాబాద్ శాసనసభ ఉప ఎన్నిక కూడా వాటితోపాటే నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.
దానంకు కలిసి రాని ఉప ఎన్నికలు

దానం నాగేందర్‌కు ఉప ఎన్నికలు కలిసి రావన్న సెంటిమెంట్ ఉన్నది. ఆయన గతంలో 2004లో ఆసిఫ్‌నగర్ నుంచి కాంగ్రెస్ టికెట్ దక్కకోవడంతో టీడీపీలో చేరి ఆ పార్టీ టికెట్‌పై పోటీచేసి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. టీడీపీలో ఇమడలేకపోయిన దానం.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ టికెట్‌పై మళ్లీ అసిఫ్‌నగర్ స్థానం నుంచి పోటీచేయగా, ఓటర్లు తిరస్కరించారు.

తాజాగా మరో ఉప ఎన్నికకు దానం సిద్ధమవుతున్నారు. ఇప్పుడు కూడా అదే ఫలితం పునరావృతం కావచ్చే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ మళ్లీ పోటీచేస్తారా? ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్టు వస్తుందా అన్నది అనుమానమేనని ఆ పార్టీ వర్గాలే చెప్తున్నాయి. ఈ స్థానం నుంచి దానం నాగేందర్‌ను తప్పించి తన ప్రధాన అనుచరుడు రోహిన్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకునేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగుతున్నాడని ప్రచారం జరుగుతున్నది.

## భారత నౌకను ఢీకొన్న పాక్ నౌక..

ఈ అంశంలో పాకిస్తాన్ స్పందన సరిగ్గా లేదని, ఎప్పట్లాగే ధాటవేత ధోరణిని పాక్ అనుసరించిందన్నారు. అలాగే, పాకిస్తాన్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ అరేబియా సముద్రంలో ఐఎన్ఎస్ కోల్‌కతా నౌక సాధారణంగా గస్తీ నిర్వహిస్తుండగా.. పాకిస్తాన్‌కు చెందిన నేవీ నౌక హునైన్ వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో పాక్ నౌక వ్యవహరించిన తీరు అనైతికంగా ఉంది. ఇది ఇండియా–పాకిస్తాన్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఆర్టికల్ 10ని ఉల్లంఘించడమే. ఏప్రిల్, 1991లో కుదిరిన ఒప్పందంను అనుసరించి.. పీఎన్ఎస్ హునైన్ నౌక ప్రమాదకరంగా వ్యవహరించిందన్నారు.అలాగే, అంతర్జాతీయ సముద్ర జలాల్లో ప్రమాదాలు జరగకుండా ఉన్న చట్టాల్ని కూడా పాకిస్తాన్ ఉల్లంఘించిందని రణధీర్ జైశ్వాల్ ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు.. రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంపై పాకిస్తాన్ ఆర్మీ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.
భారత నౌకను ఢీకొన్న ఘటనలో పాకిస్తాన్ నౌక ఎక్కువగా ధ్వంసమైనట్లు సమాచారం. అయితే, భారత నౌకకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటన తర్వాత భారత నౌక సముద్ర జలాల్లో ఎప్పట్లాగే ప్రయాణించింది.

### 300 ఎకరాల ప్రభుత్వ

# భూమి కబ్జా అబద్ధం




నుంచి దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని, అందులో భాగమే తన ఫాంహౌజ్ వద్ద కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు పర్యటించారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా తమ భూములపై ఎందుకు విచారణ చేపట్టలేదని, పర్యటనల పేరిట ఇప్పుడే ఎందుకు హంగామా చేస్తున్నారని ప్రశ్నించారు. 22ఎ జాబితా, ముఖ్యమంత్రి తమ్ముళ్ల భూ కుంభకోణాలను, మంత్రి పొంగులేటి, ఆయన కొడుకు చేస్తున్న భూ దందాలను బీఆర్ఎస్ ఎండగడుతుండడంతో కక్షకట్టి తమపై ఎదురుదాడికి దిగుతున్నారని ఆరోపించారు. తన ఆస్తుల గురించి ప్రజలకు తెలియనిదేమీ కాదని, ప్రతి ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను పూర్తిగా వెల్లడించానని చెప్పారు. తన ఫాంహౌజ్‌లో విలాసవంతమైన భవనాలు లేవని, కనీసం ఒక బాత్‌రూం కూడా లేదన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటన పేరుతో పోలీసు ఉన్నతాధికారులతో పాటు మొత్తం 3వేల మంది పోలీసులు, డ్రోన్ కెమెరాలు, బుల్లెట్ ప్రూఫ్ బస్సులతో ఏదో యుద్ధానికి వస్తున్నట్లు సిద్దిపేట మీదికి వచ్చారని మండిపడ్డారు. రంగనాయకసాగర్ వద్ద తాను కొనుగోలు చేసిన భూమి విషయంలో ఒక్క చిన్న తప్పు కూడా చేయలేదని, ఏదైనా తప్పు ఉన్నట్లు నిరూపిస్తే మొత్తం భూమిని ప్రభుత్వానికే వదిలేస్తానన్నారు. వెలికట్ట గ్రామంలో ఎక్స్‌సర‍్వీసమన్‌ల భూమికి సంబంధించిన ఎన్‌వోసీ ఇస్తేనే.. తన మామ ఆ భూమిని కొనుగోలు చేశారని చెప్పారు.

# పోలవరం ఎత్తు విషయంలో దుష్ప్రచారం

అమరావతి, పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా ఖండించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అథారిటీకి పలుమార్లు ప్రతిపాదనలు పంపిందని, ఇప్పుడు ఆ తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.
2022 జనవరిలో వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఫేజ్–1, ఫేజ్–2గా విభజిస్తూ, 41.15 మీటర్ల ఎత్తును ప్రతిపాదించిందని మంత్రి తెలిపారు. అప్పటి స్పెషల్ సీఎస్ పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవోకు లేఖ రాసి రూ.10,911.15 కోట్ల నిధులు కోరారని చెప్పారు. అనంతరం జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పోలవరం ప్రాజెక్టు సీఈ తదితరులు కూడా వైసిపి పాలనలో పలుమార్లు లేఖలు రాశారని, ఆ లేఖల్లో పోలవరం ఎత్తు 41.15 మీటర్లుగా స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు.విభజించి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసింది జగన్ ప్రభుత్వం కాదా? అని మంత్రి నిమ్మల ప్రశ్నించారు. 2024 ఫిబ్రవరి 16న వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పోలవరం ప్రాజెక్టు ఫేజ్–1 అంచనా వ్యయాన్ని రూ.30,436.95 కోట్లుగా నిర్ధారించిందని మంత్రి గుర్తు చేశారు.2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఎప్పుడూ ఫేజ్–1, ఫేజ్–2గా విభజించలేదని స్పష్టం చేశారు. నాటి టిడిపి ప్రభుత్వం హయాంలోనే 11.02.2019 న జరిగిన 141 వ సాంకేతిక సలహా కమిటీ (టిఏసి) సమావేశంలో 2017–18 ధర స్థాయి (పిఎల్) ప్రకారం రూ. 55, 548. 87 కోట్లకు 45.72 మీటర్ల ఎత్తుకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం లభించిందని చెప్పారు. నాడు మా ప్రభుత్వ హయాంలో ఫేజ్–1, ఫేజ్–2 అనే ప్రతిపాదన ఎక్కడైనా ఉందా? జగన్ చేసిన పాపానికి మా ప్రభుత్వాన్ని బాధ్యులను చేయాలని చూస్తున్నారు. నాడు వైసిపి ఫేజ్–1, ఫేజ్–2 ప్రతిపాదన అంగీకారం కు సంబందించి అన్ని ఆధారాలు ఉన్నాయని మంత్రి నిమ్మల అన్నారు.

**45.72 మీటర్ల ఎత్తుతోనే పోలవరం నిర్మాణం:**
గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ అవార్డు–1980 ప్రకారం పోలవరం స్పిల్‌వే, ఈసీఆర్ఎఫ్ డిజైన్లు 45.72 మీటర్ల ఎత్తుతో, 194.60 టీఎంసీల పూర్తి నిల్వ సామర్థ్యానికి అనుగుణంగానే రూపొందించబడ్డాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా పోలవరం నిర్మాణ పనులను 45.72 మీటర్ల ఎత్తు, 194.60 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతోనే పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు విషయంలో కూటమి ప్రభుత్వం, గత ప్రభుత్వం మాదిరిగా, ఏమాత్రం రాజీపడదు అని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, గోదావరి ట్రిబ్యునల్ అనుమతించిన మేరకు 45.72 మీటర్ల ఎత్తుతో నీటిని నిల్వ చేసేలా, ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మొదట 41.15 మీటర్లకు నీరు నిల్వ చేసి, తర్వాత 45.72 మీటర్ల కాంటూరుకు నిల్వ చేసేందుకు అవసరమైన ఆర్‌అండ్‌ఆర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రం నుండి ఆమోదం కోరతామని అన్నారు

**పోలవరాన్ని విధ్వంసం చేసింది వైసీపీ ప్రభుత్వమే:**
పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి, ప్రాజెక్టు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గించడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు గండికొట్టారని ఆరోపించారు.

## రేవంత్..ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పు!

హైదరాబాద్, సెప్టెంబర్ 18తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై ఇన్నాళ్లూ అసత్య ఆరోపణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల భూములు ఉన్నాయంటూ ఇన్నాళ్లూ పదే పదే ఊదరగొట్టిన రేవంత్‌రెడ్డి, చివరకు అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌కు ఉన్నది 67 ఎకరాలేనని ఒప్పుకోవడంతో ప్రజల ముందు ఆయనే దోషిగా నిలబడ్డారని చెప్పారు ఇదంతా ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయ కుట్రలో భాగమేనని దుయ్యబట్టారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నదని, ఈ అంశంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందనే భయంతోనే ముఖ్యమంత్రి డైవర్షన్ రాజకీయాలకు దిగారని మండిపడ్డారు. పద్నాలుగేండ్లపాటు ఉద్యమం నడిపి స్వరాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తన జీవితంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారని, ఆయన నిర్ణయాలన్నీ ఎల్లప్పుడూ పేదలు, అణగారిన వర్గాల కేంద్రంగానే ఉంటాయని తేల్చిచెప్పారు.ావస్త్రఅంశ్రీఫ్అజవ దీథుఅఎష్ట్ర

రెవెన్యూ అధికారులు చేయాల్సిన విచారణ పనులను రాజకీయ నేతలు చేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటి తమ నేతల భూముల్లోకి చొరబడాలని చూస్తే స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు కచ్చితంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు.

# విద్యుత్తు కోతలపై సభలో సమరం..

ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు : ఏలేటి
రాష్ట్రంలో కరెంట్ కోతలు తీవ్రంగా ఉన్నాయని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి జీరో అవర్‌లో ప్రస్తావించారు. రోజుకు ఐదారు గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. మోటర్లు పనిచేయక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. డిప్యూటీ సీఎం ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని కోరారు. ఎల్ నినో సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కరెంట్ సరఫరా చేసి రైతులకు అండగా నిలువాలని సూచించారు.
ప్రతిపక్షాలకు ఆయుధంగా : సంజీవ్‌రెడ్డి
విద్యుత్తు కోతల సమస్య తీవ్రంగా ఉన్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. రైతులు ధర్నాలకు దిగుతున్నారని, ఇది ప్రతిపక్షాలకు ఆయుధంగా మారిందని తెలిపారు. విద్యుత్తు సర్దుబాటు చేసి అందించాలని కోరారు. కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ప్రస్తావించారు. మంత్రి చొరవ తీసుకుని ఈ ఇబ్బందులను తొలగించాలని కోరారు. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌ను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఇండ్లపై ఉన్న ఎల్‌టీ విద్యుత్తు లైన్లను తొలగించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు.
'కోతల' సర్కార్‌పై ఆగ్రహం
అప్రకటిత కరెంట్ కోతలతో పంటలు ఎండుతున్నాయి. దీంతో సర్కార్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ పలుచోట్ల కర్షకులు నిరసనకు దిగారు. శుక్రవారం నల్లగొండ జిల్లా దామరచర్ల సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు
కరెంట్ సమస్య ఉన్నది : కూనంనేని

రాష్ట్రంలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉన్నదని సీపీఐఎల్పీ నేత కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ సమయంలో రోజుకు 300 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగమవుతుండగా, రాష్ట్రంలో స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 130 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉన్నదని తెలిపారు. 170 మిలియన్ యూనిట్ల విద్యుత్తును బయటి నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉన్నదని చెప్పారు. కొత్తగూడెం (కేటీపీఎస్)లో స్థలమున్నదని, అన్ని రకాల వసతులున్నాయని 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు.
రాత్రిపూట వస్తలేదు : అనిరుధ్ రెడ్డి

తన నియోజకవర్గంలోని ఓ మండల కేంద్రానికి వెళ్తే రాత్రిపూట కరెంట్ వస్తలేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో ఎల్ నినో ప్రభావంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరెంటు, నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, దీని నుంచి బయటపడేందుకు ప్రతిపక్షాలు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కరెంట్ సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.
వర్షాల కోసం జై శ్రీరాం అనలేరా..?

రాష్ట్రంలో వర్షాలు కురువాలని తాము పూజలు చేస్తే ప్రతిపక్షాలు ధర్నాలు చేస్తున్నాయని అనిరుధ్‌రెడ్డి మండిపడ్డారు. దీనికి బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓట్ల కోసమే బీజేపీ నేతలు జైశ్రీరాం అంటారని, వర్షాల కోసం జైశ్రీరాం ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు.
కరెంటియ్యకపోతే పంటలెట్ల?
విద్యుత్తు కోతలపై రైతుల ఆందోళన
పలు జిల్లాల్లో సబ్‌స్టేషన్ల ముట్టడి
నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 18 : కరెంటియ్యకపోతే పంటలెట్ల పండుతాయని రైతులు సర్కార్‌ను నిలదీస్తున్నారు. ఓవైపు వర్షాలు లేక.. మరోవైపు సర్కారేమో కరెంటియ్యకపోతే నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యుత్తు కోతలను నిరసిస్తూ శుక్రవారం కూడా పలు జిల్లాల్లో రైతులు సబ్‌స్టేషన్లను ముట్టడించారు. రోడ్లపై ధర్నాలు, రాస్తారోకో చేపట్టారు. లోవోల్టేజీ సమస్య, అప్రకటిత కరెంటు కోతలను నిరసిస్తూ నల్లగొండ జిల్లా దామరచర్లలోని సబ్‌స్టేషన్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు

# ప్రపంచంలో సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా వ్యవసాయానికి, రైతులకు ప్రత్యామ్నాయం గమనం

వ్యవసాయశాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కింజరపు అచ్చెన్నాయుడు, ఆర్.వినోద్, పి. ప్రసాద్, జీఎన్ఎ?స రాజశేఖరన్, పీఎం నరేంద్రస్వామి ఇతర అధికారులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడారు.రాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయనే దానితో సంబంధం లేకుండా అందరినీ కలుపుకొని వెళ్తూ దేశమే మొదటి ప్రాధాన్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కృత్రిమ మేధ, మెషీన్ లర్నింగ్, రోబోటిక్స్ లాంటి ఆధునిక సాంకేతికతలు ప్రపంచాన్ని మారుస్తున్నా వ్యవసాయానికి ప్రత్యామ్నాయం లేదని అన్నారు. పండ్లు, కూరగాయలు, ఆహార ధాన్యాలను పొలాల్లో రైతులు పండించాల్సిందేనని.. వ్యవసాయం లేకుండా ప్రపంచం నడవదని తెలిపారు. భారత్‌ను ప్రపంచానికి అన్నపూర్ణగా మార్చటమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోని 140 కోట్ల మంది జనాభాకు ఆహారభద్రత కల్పించటమే మొదటి లక్ష్యమని అన్నారు. రైతుల ఆదాయం పెంచటం తమ రెండో లక్ష్యమని తెలిపారు. ప్రజలకు పోషకాహార భద్రత కల్పించటం మూడో లక్ష్యమని పేర్కొన్నారు.

వాతావరణాన్ని బట్టి పంటల ప్రణాళిక
సుగంధ ద్రవ్యాలు, కాఫీ, జీడిపప్పు, కోకో, గంధం లాంటి ఉద్యాన పంటల సాగుకు దక్షిణాది రాష్ట్రాల్లో అపార అవకాశాలున్నాయని, ఇవి పోషకాహార భద్రతకు దోహదం చేస్తాయని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. 'ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించాం. కాలంచెల్లిన పాత చట్టాలు, విధానాల్లో మార్పులు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు సూచనలు చేయాలి. వాటిని సంస్కరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది' అని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ, ఏపీ ముందంజలో ఉన్నాయని అన్నారు.

# బఫెట్ మరో సంచలనం..

అపర కుబేరుడు వారెన్ బఫెట్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకే పెట్టుబడుల కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పోస్ట్‌ను వదులుకున్న ఆయన ఈసారి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అర్ధ శతాబ్దం పైగా చైర్మన్‌గా సేవలందించిన ఆయన.. శుక్రవారం బాధ్యతల నుంచి వైదొలిగారు. అందరూ వ్యాపారవేత్తల మాదిరిగానే ఆయన కూడా తన వారసుడు హొవార్డ్ బఫెట్‌ను తదుపరి చైర్మన్ చేయనున్నారు.

పెట్టుబడుల దిగ్గజం వారెన్ బఫెట్ ఏడాదిలో మరో పదవికి రాజీనామా చేశారు. బెర్క్‌షైర్ హాత్‌వేను సంపన్న కంపెనీగా తీర్చిదిద్దిన బఫెట్ ఈ ఏడాది ఆరంభంలోనే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవిని వదులకున్నారు. ఈసారి ఆయన చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. 56 ఏళ్ల పాటు ఈ హోదాలో కొనసాగిన ఆయన తన వారసుడికి పగ్గాలు అప్పగించనున్నారు.



కంపెనీ వాటాదారులకు రాసిన రాజీనామా లేఖలో భావోద్వేగానికి లోనైన బఫెట్.. ప్రస్తుతం సంస్థ సరైన వ్యక్తి చేతుల్లోనే ఉందని అన్నారు. '1965 నుంచి బెర్క్‌షైర్‌లో పనిచేస్తున్నా. అరవై ఏళ్లు గడిచినా ఇప్పటికీ ప్రపంచంలోని అత్యుత్తమ జాబ్ నాకుంది. నా వయసు వాళ్లలో చాలామంది ఇలా చెప్పకపోవచ్చు. జరుగబోయే దాని గురించి నేను ఎప్పుడూ సంతృప్తి చెందలేదు. కంపెనీని గ్రెగ్ చూసుకుంటాడు. ఈ సంస్థ విలువలు, సంస్కృతిని హొవార్డు కాపాడుతాడు. వీరిద్దరూ ఎంతో ముఖ్యమైనవారు' అని బఫెట్ పేర్కొన్నారు.రిటైర్ అయినప్పటికీ ఈ కుబేరుడు.. చైర్మన్ ఎమిరిటస్‌గా వ్యవహరించనున్నారు. అనంతరం కుమారుడు హొవార్డ్ బఫెట్‌ని తదుపరి చైర్మన్ చేయనున్నారు బఫెట్. 1993 నుంచి బోర్డులో సభ్యుడిగా కొనసాగుతున్న హొవార్డ్.. ఒరాకిల్ ఆఫ్ ఒమహాలోనూ సేవలందిస్తున్నారు. బఫెట్ సీఈవోగా రాజీనామా చేసిన అనంతరం ట్రిలియన్ అమెరికా డాలర్ల మార్కెట్ విలువున్న కంపెనీని గ్రెగ్ అబెల్ చూసుకుంటున్నారు.

## పందికొక్కుల్లా దోచుకుంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు'

-- కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల తీరుపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫైర్



నల్లగొండ, సెప్టెంబర్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చలేక తీవ్ర ఫ్రస్టేషన్‌లో ఉందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రెండు టర్మ్‌లు ఓడిపోయినా సరిపోయేంత డబ్బును ఈ కొద్ది నెలల్లోనే సంపాదించామని బహిరంగంగా చెప్పుకుంటున్నారన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలనపై ఎలాంటి గ్రిప్ లేదని, పాలనను గాడిలో పెట్టకుండా కేసీఆర్, ఆయన కుటుంబంపై రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత

నల్లగొండకు నీళ్లు ఇవ్వకుండా అన్యాయం

ఏఎమ్మార్పీ ప్రాజెక్టు ద్వారా నల్లగొండ జిల్లాకు రావాల్సిన నీటిని అందించకుండా ఎడమ కాల్వ ద్వారా ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారని లింగయ్య ఆరోపించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ఆదేశాలకు నల్లగొండ జిల్లా ఇరిగేషన్ మంత్రి తల ఊపుతూ జిల్లాకు అన్యాయం చేస్తున్నారన్నారు. మరోవైపు పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రాకు నీటిని తరలిస్తున్నా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. మరో 10--15 రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.

దళితులపై వేధింపులు.. పోలీస్ వ్యవస్థ దుర్వినియోగం

కాంగ్రెస్ పాలనలో దళితులపై వేధింపులు పెరిగాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకల వద్ద కూడా రాజకీయాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పలగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, వార్డు మెంబర్లు సొంత డబ్బులతో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి షెడ్డు నిర్మిస్తే, ఎమ్మెల్యే అనుచరులు దాన్ని తొలగించినట్లు చెప్పారు. దీనిని ప్రశ్నించిన దళితులు, బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసి, తలుపులు బద్దలుగొట్టి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎమ్మెల్యేల మెప్పు కోసం కాకుండా చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా పని చేయాలని చిరుమర్తి లింగయ్య హితవు పలికారు.

## సర్వారం తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం..!

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 18: (నమస్తే తెలంగాణ): తండాల సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పరి తపించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఆదివాసీ గిరిజనుల తండాల సమగ్రఅభివృద్ధికి నిరంతరం ఆలోచన చేసి, అనేక సంక్షేమ కార్యక్రమాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన పథకాల సృష్టికర్త కేసీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు నాయకులు. ఎస్టీల రిజర్వేషన్ 10 శాతానికి పెంచి 4 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సుజాతనగర్ మండలం, సర్వారం తండాలో గిరిజనులు బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.కొత్త చట్టాలను పరిశీలించండికేసీఆర్‌కు క్షీరాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే గిరిజన బిడ్డలకు రిజర్వేషన్ 6 శాతం నుంచి 10 శాతానికి కేసీఆర్ పెంచారని వెల్లడించారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్

చండూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ వార్షిక తనిఖీ




చండూరు, సెప్టెంబర్ 18 : పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం చండూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీలో భాగంగా ఆయన తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని అధికారులకు సూచించారు.

అదేవిధంగా స్టేషన్‌లోని క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీడీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, స్టేషన్ రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను ఆయన పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, గతంలో నేరాలు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరమైన పరిధిలో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ రాము, ఎస్.ఐ శివకుమార్ ఉన్నారు.

## ఎస్సారెస్పీ భూములనుపరిశీలించిన కలెక్టర్



హుజు రా బాద్/ సైదాపూర్: మండ లంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో ఎస్సారెస్పీకి సంబంధించిన భూములను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు నాలుగు సర్వే నంబర్ల పరిధిలో ఉన్న సుమారు 24 ఎకరాల భూమి వివరాలను పరిశీలించిన కలెక్టర్.. భూమి ప్రస్తుత పరిస్థితి, వినియోగం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సైదాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్‌ను అడిగి భూమికి సంబంధించిన పలు వివరాలను తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ భూమి ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉందా? అనే అంశంపై క్షేత్రస్థాయి పరిస్థితులను కలెక్టర్ పర్యవేక్షించారు. భూమికి సంబంధించిన సర్వే నంబర్లు, విస్తీర్ణం, రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలను పరిశీలించి సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.

కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ 22న పర్యాటక రంగంపై జిల్లా స్థాయి పోటీలు




నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 18 : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లోని యువ టూరిజం క్లబ్ సభ్యులకు పర్యాటక రంగంపై అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయిలో వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు నల్లగొండ జిల్లా టూరిజం, ఇన్ఫర్మేషన్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖ, పర్యాటక శాఖ సంయుక్తంగా 2047 వికసిత్ భారత్, రైజింగ్ తెలంగాణ లక్ష్యాల సాధనలో భాగంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి పోటీలను ఐదు కేటగిరీల్లో నిర్వహించనున్నారు. మొదటి కేటగిరీలో షార్ట్‌ఫిల్మ్, రీల్ కాంపిటీషన్ ద్వారా పర్యాటక ప్రాంతాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం, రెండో కేటగిరీలో సాంగ్స్, డ్యాన్స్, డ్రామా, స్కిట్స్, మూడో కేటగిరీలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్, నాలుగో కేటగిరీలో పర్యాటక ప్రాంతాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన అంశాలు, ఐదో కేటగిరీలో హెరిటేజ్ వాక్, ఫుడ్ ఫెస్టివల్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండిఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సెప్టెంబర్ 22న నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఎంపికైన విద్యార్థులు అదే రోజు ఉదయం 8.30 గంటలకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. పాఠశాల స్థాయి జిల్లా పోటీలను సెప్టెంబర్ 24న దేవరకొండ ఖిల్లా వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు అక్బర్ అలీ తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు నాగార్జున ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు నర్సింగ్‌ను 9985930885, 8074487020 నంబర్లలో సంప్రదించవచ్చు. పాఠశాల స్థాయి సమాచారం కోసం టూరిజం అడ్వైజర్ ఫర్హాన్‌ను 9966459755 నంబర్‌లో సంప్రదిం చాలని జిల్లా టూరిజం, ఇన్ఫర్మేషన్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ సూచించారు.

## నాలుగు పిల్లలకు జన్మనిచ్చిన చీతా..

ప్రాజెక్ట్ చీతాలో కీలక ఘటన



: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్ట్ చీతాలో కీలక ఘటన చోటు చేసుకుంది. కూనో నేషనల్ పార్క్ పరిధిలోని ఒక చీతా.. నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. అది కూడా ప్రాజెక్ట్ చీతా ప్రారంభమైన నాలుగేళ్ల తర్వాత ఈ విషయం వెలుగు చూడటం విశేషం. కేజీపీ 12 అనే చీతా పిల్లలకు జన్మనిచ్చిందని తెలిపారు.

ప్రస్తుతం తల్లి చీతా, నాలుగు పిల్లలు సురక్షితంగా ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇక్కడ అసలైన విశేషం.. చీతా నాలుగు పిల్లలకు జన్మనివ్వడమే కాదు. ఆ జన్మనిచ్చిన తల్లి చీతా కూడా ఇండియాలోనే పుట్టడం మరో విశేషం. దేశంలో అంతరించిపోయిన చీతాలను తిరిగి తెచ్చే ఉద్దేశంతో నాలుగేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ చీతా ప్రారంభించిన సంగతి తెలిసిందే. నమీబియా సహా ఆఫ్రికా దేశాల నుంచి చీతాలను ఇండియా తీసుకొచ్చారు. ఇక్కడ వాటి సంతతిని వృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది.

ఈ నేపథ్యంలో నాలుగేళ్ల క్రితం మోదీ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17)న మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్కులో చీతాల్ని ప్రవేశపెట్టారు. అప్పటినుంచి చీతాలు అక్కడ వృద్ధి చెందుతున్నాయి. కొన్ని చీతాలు పిల్లలకు జన్మనిచ్చాయి. మధ్యలో కొన్ని చీతాలు మరణించాయి. దీంతో ఈ ప్రాజెక్టు సక్సెస్ అవుతుందా అనే సందేహాలు వెల్లువెత్తాయి. కానీ, ఇండియాలో జన్మించిన చీతానే ఇప్పుడు మళ్లీ నాలుగు చీతా పిల్లలకు జన్మనివ్వడం విశేషం. దీంతో ఈ ప్రాజెక్టు విజయవంతంగా కొనసాగుతోందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. తాజాగా జన్మించిన నాలుగు పిల్లలకు సంబంధించిన వీడియోను కేంద్ర మంత్రి షేర్ చేశారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
శనివారం 19-9-2026

# బిక్కవోలులో వైఎస్ఆర్సీపీ గుర్తింపు కార్డుల పంపిణీ.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపు



మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి.

బిక్కవోలు, సెప్టెంబర్18, అనపర్తి నియోజికవర్గ ప్రతినిధి కర్రిదుర్గారెడ్డి, తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న కార్డులను త్వరలోనే తదుపరి దశలో అందజేస్తామని చెప్పారు. గ్రామ సమన్వయకర్తలు తమ పరిధిలోని కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించిబాధ్యతగా కార్డులను అందజేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని కోరారు. ఎన్నికల ప్రకటన వచ్చిన తర్వాత సమయం తక్కువగా ఉంటుందని, అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల్లో సామాజిక వర్గాల వారీగా, మహిళలకు కేటాయించిన స్థానాలను దృష్టిలో ఉంచుకుని సమర్థులైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించామని, అందుకే ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లగలిగామని అన్నారు. కూటమి ప్రభుత్వం 'మన ఇంటికి మన ప్రభుత్వం' పేరుతో కేవలం అరగంటలోనే గ్రామ సందర్శనలు ముగిస్తోందని, ప్రజల ముందుకు వెళ్లేందుకు నాయకులు భయపడుతున్నారని విమర్శించారు.

గతంలో జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ, రైతు ఉచిత బీమా, డ్వాక్రా రుణాలు, రుసుముల చెల్లింపు వంటి పథకాలు పటిష్టంగా అమలయ్యాయని, నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక్క రూపాయి ముందస్తు చెల్లింపు లేకుండానే రైతు బీమా వర్తించేదని, ఇప్పుడు ఎకరానికి 600 నుంచి 800 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రజలు రెండు ప్రభుత్వాల పాలనను పోల్చి చూస్తున్నారని, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి గతంలో చేసిన మంచిని గుర్తు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన అమలు కాని వాగ్దానాలను, ప్రజలుమోసపోయిన తీరును వివరించాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, రొంగల అప్పాజీ, మండల సమన్వయకర్త పోతుల ప్రసాద్ రెడ్డి, బిక్కవోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర విభాగ కమిటీ కార్యదర్శి బొడ్డు ముత్యాలరావు, బిక్కవోలు మండలంలోని అన్ని గ్రామాల సమన్వయకర్తలు, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యే నాగేందర్‌పై హైకోర్ట్ అనర్హతవేటు



హైదరాబాద్, సెప్టెంబర్ 18బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై రాష్ట్ర హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినట్టు నిర్ధారించింది. ఆయనను అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, అదే పార్టీలో కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ద్వారా బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టేనని ధర్మాసనం తేల్చి చెప్పింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23న కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని 2(1)(ఏ)తోపాటు ఆర్టికల్ 191(2) ప్రకారం ఎమ్మెల్యే పదవికి అనర్హుడని ప్రకటించింది.రాజకీయ వార్తలు చదవండిఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్టు స్పష్టంచేసింది. అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ ఈ ఏడాది మార్చి 11న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. దానం నాగేందర్‌పై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి 2024 మార్చి 18న, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి 2024 జూలై 1న స్పీకర్ వద్ద పిటిషన్ దాఖలు చేశారు. వీటిని స్పీకర్ కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ ఇద్దరూ వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనల విన్న ధర్మాసనం ఆగస్టు 21న తీర్పును రిజర్వు చేసింది. శుక్రవారం 91 పేజీల కీలక తీర్పును వెలువరించింది.ప్రపంచ పటాలు పరిశీలించండి

అసెంబ్లీ బయట వ్యవహారమన్న స్పీకర్

అనర్హత పిటిషన్లపై విచారణ జరిపిన స్పీకర్ ఈ ఏడాది మార్చి 11న వాటిని కొట్టివేసిన సంగతి తెలిసిందే. స్పీకర్ తన ఉత్తర్వులో ప్రధానంగా.. పదో షెడ్యూల్ కింద తన పరిధి శాసనసభలోని కార్యకలాపాలతో ముడిపడి ఉంటుందని, సభ వెలుపల సభ్యుడి రాజకీయ కార్యకలాపాలను ఆధారంగా చేసుకొని అనర్హత ప్రకటించలేమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టు తేల్చడానికి 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడం మాత్రమే సరిపోదని, దానం నాగేందర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని, కాంగ్రెస్‌లో అధికారికంగా చేరినట్టు నిరూపించే సభ్యత్వ ఆధారాలు లేవని, బీఆర్ఎస్ కూడా ఆయనపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

సభ వెలుపల చర్యలూ పరిగణనలోకి తీసుకోవాలి

స్పీకర్ వెల్లడించిన కారణాలను హైకోర్టు తోసిపుచ్చింది. పదో షెడ్యూల్ కింద అనర్హతను నిర్ణయించేటప్పుడు అసెంబ్లీలో సభ్యుడి ప్రవర్తన, ఓటింగ్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కీలకమైన 'సభ వెలుపలి చర్య'గా కోర్టు పరిగణించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ తరఫున నామినేషన్ దాఖలు చేయడం, ఆ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడం వంటి చర్యలు ఆయన మొదటి పార్టీ పట్ల రాజకీయ అనుబంధాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టు నిర్ధారించడానికి సరిపోతాయని స్పష్టం చేసింది.

శాసనసభ వెలుపల జరిగిన చర్యల ఆధారంగానూ పదో షెడ్యూల్ కింద అనర్హతను నిర్ధారించవచ్చని డాక్టర్ మహాచంద్రప్రసాద్‌సింగ్ వర్సెస్ చైర్మన్, బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ధర్మాసనం పేర్కొన్నది. ఇదే అంశంపై సుప్రీంకోర్టు గతంలో రవి ఎస్ నాయక్, ఆర్ భూపతిరెడ్డి, కొండా మురళీధర్‌రావు, రాజేంద్రసింగ్ రాణా తదితర కేసుల్లో కూడా సభ వెలుపల ప్రవర్తన ఆధారంగా పదో షెడ్యూల్ కింద అనర్హత వేటు తీర్పులు వెలువడ్డాయని గుర్తుచేసింది. ఈ మేరకు దానం నాగేందర్ కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకొని, ఆయనపై పదో షెడ్యూల్ 2(1)(ఏ) కింద అనర్హతను నిర్ణయించవచ్చని ధర్మాసనం పేర్కొన్నది.

స్పీకర్ తీర్పు న్యాయ సమీక్షకు అతీతం కాదు

ధర్మాసనం తన తీర్పులో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పరిధి, స్పీకర్ అధికారాలు, న్యాయ సమీక్ష పరిధి, సాక్ష్యాల ప్రాముఖ్యత, అనర్హత అమల్లోకి వచ్చే తేదీ తదితర అంశాలను సమగ్రంగా విశ్లేషించింది. రాజ్యాంగ ఆదేశాల ఉల్లంఘన, దురుద్దేశం, సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘన, చట్టపరంగా నిలబడని నిర్ణయం వంటి నాలుగు అంశాలపై హైకోర్టు ఆర్టికల్ 226 కింద జోక్యం చేసుకోవచ్చని వివరించింది. స్పీకర్ పదో షెడ్యూల్ కింద వ్యవహరించేటప్పుడు ట్రిబ్యునల్ చైర్మన్ పదవిలో విధులు నిర్వహిస్తారని, కాబట్టి ట్రిబ్యునల్ నిర్ణయాలను న్యాయ సమీక్ష చేయవచ్చని తేల్చిచెప్పింది. దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎలాంటి క్రమశిక్షణ చర్య తీసుకోకపోవడం, ఆయనను పార్టీ సభ్యుడిగా కొనసాగించడం, అసెంబ్లీలో పార్టీ విప్‌లను పాటించడం తదితర అంశాలను స్పీకర్ కీలకంగా పరిగణించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది.రాజకీయ వార్తలు చదవండిఇది పదో షెడ్యూల్‌లోని 2(1)(బీ) కింద ఏర్పడిన అనర్హతను తొలగించవని స్పష్టం చేసింది. రాజకీయ పార్టీ విప్‌కు విరుద్ధంగా సభలో ఓటు వేయడం లేదా ఓటింగ్‌కు దూరంగా ఉండడం వంటి పరిస్థితులకు సంబంధించిన 2(1)(ఏ)లో పార్టీ క్షమాపణకు ఆస్కారం ఉంటుందని, కానీ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్న అంశాన్ని పరిశీలించే 2(1)(ఏ)లో అదే సూత్రాన్ని వర్తింపజేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ రికార్డుల్లో కొనసాగడం లేదా పార్టీ ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకోకపోవడం వల్ల 2024 ఏప్రిల్ 23న జరిగిన అనర్హత చర్య చెరిగిపోదని పేర్కొన్నది. అనర్హత పిటిషన్‌లో ప్రతి అనుబంధ పత్రాన్ని సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం ధ్రువీకరించలేదన్న స్పీకర్ ఉత్తర్వులను హైకోర్టు తోసిపుచ్చింది.రవి ఎస్ నాయక్, డాక్టర్ మహాచంద్రప్రసాద్‌సింగ్ కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ.. 1986 నాటి డిస్‌క్వాలిఫికేషన్ రూల్స్ 'ప్రక్రియాపరమైనవి' మాత్రమేనని చెప్పింది. ల్ ఉద్దేశమే దెబ్బతింటుందని పేర్కొన్నది. చిన్నపాటి ప్రక్రియాపరమైన లోపాన్ని చూపించి వాస్తవంగా అనర్హతకు గురైన సభ్యుడు తప్పించుకునే పరిస్థితి రాకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయాన్ని హైకోర్టు గుర్తుచేసింది. కాబట్టి రూల్ 6(6), 6(7)లోని ధ్రువీకరణ లోపాలను ఆధారంగా చేసుకొని అనర్హత పిటిషన్‌ను కొట్టివేయడం చట్టబద్ధం కాదని పేర్కొన్నది.

# అంగన్వాడి పోషణ వారోత్సవాలలో గర్భవతులు, బాలింతలు తల్లులకు అవగాహన కార్యక్రమం



ములకలచెరువు,సెప్టెంబర్18 తంబళ్లపల్లి నియోజకవర్గం ము లకలచెరువు మండలంలో శుక్రవారం బి. కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి పోషణ వారోత్సవాలలో భాగంగా గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు పోషముపై తీసుకోవలసిన జాగ్రత్తలలు, అంగన్వాడిలో ప్రభుత్వము అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ పిల్లలకి అందిస్తున్న బాలామృతం, బియ్యం, పప్పు, గుడ్లు, ఆకుకూరలు తినడం వల్ల పిల్లలు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు ఆరోగ్యంగా ఉంటారు అని తెలిపారు. పిల్లల పోషణ పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు గర్భవతులు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ల క్రితం కాలువలు తవ్వినప్పుడు ఎలా ఉన్నాయో. ఇప్పుడు అలానే ఉన్నాయి



పిఠాపురం, సెప్టెంబర్18 పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో, కాకినాడ పార్లమెంట్ సభ్యులుతంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ప్రధాన కాలువలో లాంగ్ స్టిక్ మెషీన్ల ద్వారా డీసిల్టింగ్, జంగిల్ క్లియరెన్స్ పనులు నాణ్యతా ప్రమాణాలతో కొనసాగుతున్నాయి.పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామం వద్ద జరుగుతున్న కాలువ పనులను గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలు,అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తాము ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నామని, సుమారు 70 ఏళ్ల క్రితం కాలువలు తవ్విన సమయంలో అవి ఎంతో విశాలంగా, శుభ్రంగా ఉండేవని తెలిపారు. కాలక్రమేణా కాలువల్లో పూడిక పేరుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వల్ల కాలువల విస్తీర్ణం దాదాపు సగానికి తగ్గిపోయిందని పేర్కొన్నారు.ప్రస్తుతం కాలువల్లో జరుగుతున్న డీసిల్టింగ్, జంగిల్ క్లియరెన్స్ పనులతో తిరిగి కాలువలు విశాలంగా, శుభ్రంగా మారుతున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి, కాలువలకు పూర్వ వైభవం వస్తుండటం ఆనందంగా ఉందని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం చేపడుతున్న ఈ పనులు చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సంతోష్ కుమార్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చిత్రాడ జనసేన గ్రామ ఇన్‌చార్జ్ నంద్యాల జాన్, వైస్ ఇన్‌చార్జ్ దేశిరెడ్డి సతీష్ , బావిశెట్టి నందీశ్వరరావు,పెంట వెంకటేష్,పాలూరి మల్లేశ్వరరావు, కుక్కల శ్రీనివాస్, కోలా శ్రీనివాస్, స్థానిక రైతులు, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాసమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏలు నిరసన




ములకలచెరువు,సెప్టెంబర్18( ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలంటూ రెవెన్యూ విఆర్ఏలు శుక్రవారం కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలని, గ్రామ సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన వారికి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, వీఆర్ఏలకు సంబంధించిన ఇతర పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని,

వీటితోపాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని, తాసిల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రెడ్డి అన్నకు అందజేశారు.

# కేటీఆర్‌కు కేవలం లీజుకే ఇచ్చిన.. వివాదంపై ప్రదీప్‌రెడ్డి క్లారిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 18 శంకర్‌పల్లి రూరల్ : బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెందిన ఫామ్‌హౌస్ అంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి ఆ ప్రాపర్టీ యజమాని ప్రదీప్‌రెడ్డి తెరదించారు. ఈ ప్రాపర్టీకి ఏకైక చట్టబద్ధమైన యజమానిని తానేనని స్పష్టంచేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ తనకు బాల్య స్నేహితుడని, ఆ కారణంతోనే ఈ స్థలాన్ని ఆయనకు లీజుకు ఇచ్చానని తెలిపారు.రాజకీయ వార్తలు చదవండికేటీఆర్‌కు తనకు మధ్య ఎలాంటి వ్యాపార లావాదేవీలు లేవని, ఇది కేవలం లీజు ఒప్పందం మాత్రమేనని తేల్చిచెపుతూ ఈ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మొత్తం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆస్తి ప్రస్తుతం తన పేరు మీదే ఉన్నదని చెప్పారు. గతంలో ఇది ఇద్దరు, ముగ్గురి చేతులు మారిందని, ఆ తర్వాత తాను ఓ రియల్టర్ ద్వారా చట్టబద్ధంగా నిబంధనల ప్రకారం కొనుగోలు చేశానని పేరొన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని కొనుగోలు దస్తావేజులు తనవద్ద ఉన్నాయని తెలిపారు.ప్రపంచ పటాలు పరిశీలించండి
ఆస్తి పరిరక్షణకు పోలీసు రక్షణ కోరుతాంరెండు రోజులుగా మీడియాలో వస్తున్న కథనాలపై ప్రదీప్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. కొన్ని రాజకీయ బృందాలు ఈ ఫామ్‌హౌస్‌ను పరిశీలించేందుకు వస్తున్నట్టు వార్తలు విన్నానని చెప్పారు. ప్రైవేట్ ఆస్తిలోకి అనుమతి లేకుండా రావడం ఎవరూ సహించరని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బలవంతంగా ప్రవేశించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, అనుమతి లేకుండా లోపలికి చొరబడేందుకు (ట్రెస్పాసింగ్) ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అలాంటి ప్రయత్నాలు జరిగితే చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ఆస్తి పరిరక్షణ కోసం పోలీసు రక్షణను కూడా కోరుతామని వెల్లడించారు.
ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తా



ప్రాపర్టీలో ఏవైనా అక్రమాలు ఉన్నాయని భావిస్తే ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తానని ప్రదీప్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు ఎలాంటి అనుమానాలున్నా తనకు చట్టబద్ధంగా నోటీసులు జారీ చేయవచ్చని చెప్పారు. ప్రభుత్వం నుంచి నోటీసు వస్తే అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తానని స్పష్టంచేశారు. తన దగ్గర పత్రాలను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం లేదా అధికారులు చట్టప్రకారం ఎలాంటి చర్యలు తీసుకున్నా తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టంచేశారు.

# ఆంజనేయులు రెడ్డికి మలేషియా గ్లోబల్ ఇన్స్పిరేషన్ అవార్డు



పిఠాపురం, సెప్టెంబర్18 కాకినాడ జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, 'ఆంధ్రశ్రీ' అనపాల ఆంజనేయులు రెడ్డికి ప్రతిష్టాత్మక మలేషియా గ్లోబల్ ఇన్స్పిరేషన్ 2026 అంతర్జాతీయ పురస్కారం లభించింది. మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం కార్యాలయంలో 'పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్' ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి. త్రివిక్రమరావు చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ?బలహీన వర్గాల అభ్యున్నతి, విద్య, వైద్యం, పేదల సంక్షేమానికి ఆంజనేయులు రెడ్డి చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు అద్దంకి రాజా తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం ఆంజనేయులు రెడ్డి మాట్లాడుతూ, ఈ గౌరవం తనతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక ప్రతినిధులు గొట్టుముక్కల నాసరయ్య, పలువురు ప్రముఖులు పాల్గొని ఆంజనేయులు రెడ్డిని అభినందించారు.

## బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన సదస్సు




పిఠాపురం, సెప్టెంబర్18:స్థానిక శ్రీ బాదం మాధవరావు (బీఎంఆర్) బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ లో విద్యార్థినులకు నెలసరి సమస్యలు, శారీరక మార్పులపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్ట్రెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ చిక్కాల వరలక్ష్మి ఈ శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ, కౌమార దశలో బాలికలు ఎదుర్కొనే శారీరక మార్పులు, రుతుక్రమ సమస్యలు, పీసీఓడీ వ్యక్తిగత పరిశుభ్రత (హైజీన్) మరియు పౌష్టికాహార ప్రాముఖ్యతపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. సరైన ఆహార నియమాలు, జీవనశైలితో హార్మోన్ల అసమతుల్యతను అదుపులో ఉంచుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా సెప్టెంబర్ నెల పొడవునా గైనకాలజిస్టుల ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ జి. శ్యాంబాబు, ఉపాధ్యాయినులు అనంతలక్ష్మి, జానకి, ఫిజికల్ ట్రైనర్ సత్యప్రియతో పాటు ఇతర ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయక ఆలయంలో మహిళలచే కుంకుమ పూజ



అగనంపూడి,సెప్టెంబర్18(
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు అగనంపూడిలోని శ్రీ సంపత్ వినాయక ఆలయంలో మహిళలచే భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం మహిళలచే ప్రత్యేక పారాయణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనిస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరిగింది. కుంకుమ పూజ, పారాయణ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ సంపత్ వినాయక ఆలయ కమిటీ తరపున పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కొండయ్యపాలెంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



మాడుగుల, సెప్టెంబర్18 భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పోతనపూడి సమీపంలోని చివరి కొండయ్యపాలెం గ్రామంలో శుక్రవారం ఘనంగా సేవా కార్యక్రమాలు, ఆశీర్వాద దీపోత్సవం నిర్వహించారు.బీజేపీ సీనియర్ నాయకులు ధర్మిశెట్టి నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మిశెట్టి నారాయణరావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ 'సేవా సంకల్ప యోజన' స్ఫూర్తితో నిరంతరం దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాజకీయ ప్రస్థానంలో పాతికేళ్లకు పైగా ప్రజాసేవలో ఉంటూ, నేటికీ అదే నిబద్ధతతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న గొప్ప నాయకుడని పేర్కొన్నారు. ఎంఎస్ఎం ఈ పథకాల ద్వారా యువతను, మహిళలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడంతో పాటు అనకాపల్లి జిల్లాకు అనేక కీలక ప్రాజెక్టులు తీసుకువచ్చారని గుర్తుచేశారు. ప్రతి పల్లెకూ సీసీ రోడ్లు, రైతులకు గోకుల షెడ్లు, ఉచిత వసతులు కల్పిస్తూ దేశవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చారనిప్రశంసించారు.
ప్రధాని మోదీ సంపూర్ణ ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని, దేశసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ గ్రామ మహిళలు, యువకులు ప్రత్యేకంగా 'ఆశీర్వాద దీపాలు' వెలిగించి పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ శ్రేణులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవీఎంసీ నీటి విభాగ అధికారులకు టీడీపీ నాయకుల అభినందనలు



అగనంపూడి,సెప్టెంబర్18 ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ అగనంపూడి 85ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ కార్యాలయంలో నీటి విభాగ అధికారి కె. సూర్యనారాయణతో పాటు సిబ్బందిని విశాఖ పార్లమెంటరీ టీడీపీ నాయకులు గంతకోరు అప్పారావు, టీఎన్‌టీయూసీ నాయకులు బలరెడ్డి సత్యనారాయణ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వేసవిలో అగనంపూడి పరిసర ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా సిబ్బంది విశిష్ట సేవలందించారని కొనియాడారు. ఇదే సమయంలో స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, సూదికొండ దిగువ ప్రాంతంలో ఇప్పటివరకు తాగునీటి కొళాయిలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పైప్‌లైన్లు వేయాలని కోరారు.దశాబ్దం క్రితం 'మూర్తి పథకం' కింద కొళాయి కనెక్షన్, పైప్‌లైన్ రాని పలువురికి ఇటీవల నీటి పన్ను చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు రావడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నా రని, వాటిని వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ అగనంపూడి జోన్ వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ కె. సూర్యనారాయణ మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగు ణంగా నిరంతరాయంగా నీటి సరఫరా అందిస్తున్నామని తెలిపారు. ఏలేరు కాలువకు గండ్లు పడినా లేదా సాంకేతిక లోపాలు తలెత్తినా ప్రజలకు ముందుగానే సమాచారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సూదికొండ దిగువ ప్రాంతంలో పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే వాటర్ ప్రాజెక్ట్ విభాగానికి పంపినట్లు వెల్లడించారు.కనెక్షన్లు లేకుండానే పన్ను నోటీసులు అందుకున్న బాధితుల వివరాలను సేకరించి, ఆ డిమాండ్ నోటీసులను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వారికి కూడా కొత్త కనెక్షన్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి నీటి బొట్టూ అమూల్యమైన దని, భావితరాల కోసం నీటి వనరుల పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొండయ్యవలస జలధార కమిటీ ప్రతినిధులు సాయన సన్యాసిరావు, బుదిరెడ్డి అప్పారావు, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

# పెదపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




పెదపూడి, సెప్టెంబర్ 18 ప్రతినిధి పల్లపాటి శిరీష్ కుమార్ : కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గ పెదపూడి మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.సమావేశం ప్రారంభంలో, ఇటీవలే అకాల మరణం చెందిన ఎంపీటీసీ దివంగత పేపకాయల రామచంద్ర రావుకు సభ్యులంతా నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మండల పరిషత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా, సెప్టెంబర్ 23వ తేదీతో పదవీకాలం ముగియనున్న మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) శ్రీమతి కేత తులసితో పాటు మండలంలోని ఎంపీటీసీ సభ్యులందరినీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. గత కొన్నేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి వారు అందించిన నిస్వార్థ సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా కొనియాడారు. వారి భవిష్యత్ కార్యాచరణకు, ప్రజాసేవకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాకినాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, అనపర్తి నియోజకవర్గ, పెదపూడి మండల కూటమి ముఖ్య నాయకులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



కోటబొమ్మాలి,సెప్టెంబర్18 శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలం కొత్తపేట గ్రామంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమయ్యాయి. జగత్ సృష్టికర్త, ఆదిపురుషుడైన విశ్వకర్మ భగవానుడిని ఆరాధిస్తూ స్థానిక విశ్వబ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహిస్తున్నారు. కొత్తపేటతో పాటు పరిసర ప్రాంతాల విశ్వబ్రాహ్మణ కుటుంబాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఉత్సవాల్లో పాలుపంచుకుంటున్నాయి. ఎన్నడూ లేని విధంగా విశ్వబ్రాహ్మణ పెద్దలు, యువకులు కఠిన నియమ నిష్టలతో చేపట్టిన ప్రత్యేక మాలాధారణ దీక్షలు ఈ ఉత్సవాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భక్తులు స్వీకరించిన ఈ దీక్షలు చూపరులలో అమితమైన భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయి. మొత్తం ఐదు రోజుల పాటు దేదీప్యమానంగా సాగే ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీమద్విరాట్ విశ్వకర్మ మూలమూర్తికి విశేష అభిషేకాలు, చండీ-విశ్వకర్మ హోమాలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని గ్రామ ప్రముఖులు రాయల సూర్యనారాయణ ఆచారి, అనుపోజు ఈశ్వరరావు ఆచారి, అనుపోజు ఆనందరావు ఆచారి తమ భుజస్కంధాలపై వేసుకుని ముందుండి నడిపిస్తున్నారు. వీరి పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించడంతో పాటు ఘనంగా నిత్య అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్నారు.

## విశ్వకర్మ జయంతి నిర్వహించిన అనపర్తి బీజేపీ ఓ బి సి మోర్చా

పెదపూడి/గొల్లలమామిడాడ సెప్టెంబర్18



పల్లపాటి శిరీష్ కుమార్):పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచనలతో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కడిమి మురళీకృష్ణ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ విశ్వకర్మలు ప్రజలకు మంచి జీవనానికి ఉపయోగ పడే పనులు చేస్తున్నారు అని, విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, ఇదే రోజున జన్మదినం జరుపుకుంటున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి విశ్వకర్మ ఆశీస్సులు మెండుగా కలగాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మురమళ్ళ వెంకటరమణ, ముమ్మిడి శివ, తోటకూర వెంకటేశ్వరరావు,కాకి సత్యనారాయణ, కర్రి సుధాకర్ రెడ్డి, వి.సుధాకర్, మల్లిడి రామారెడ్డి, ఝాన్సీ రాణి, జె. సుధాకర్ దారా సత్యవేణి, పి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ సిద్ధాంతాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలి

- అంబేద్కర్ స్టడీ సెంటర్ ద్వారా ఉచిత గ్రూప్-1, గ్రూప్-2 కోచింగ్ నిర్వహించాలి
- కాకతీయ యూనివర్సిటీ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు



హనుమకొండ, సెప్టెంబర్ 18
కాకతీయ యూనివర్సిటీలోని అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను మరింత అభివృద్ధి చేసి, విద్యార్థులకు ఉపయోగపడేలా రాష్ట్ర, కేంద్ర స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ముఖ్యంగా స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత గ్రూప్–1, గ్రూప్–2 కోచింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డా. పుల్ల శ్రీనివాస్‌తో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి విద్యార్థికి తెలియజేసేలా స్టడీ సెంటర్ కార్యక్రమాలను విస్తరించాలని కోరారు.విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేలా నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు, విద్యార్థి నాయకుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా రాజకీయ, సామాజిక అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను విద్యార్థులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చి, దాని అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు బొచ్చు తిరుపతి, డా. వడ్డేపల్లి మధు, బొట్ల మనోహర్, కుమ్మరి శ్రీనాథ్, ఎల్తూరి సాయికుమార్, మట్టెడ కుమారస్వామి, కలకోట్ల సుమన్, పర్లపల్లి శ్రీశైలం, అంబాల రాజేష్, పెండ్యాల రాకేష్, అడ్డూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎవరి కులం ఎంతో.. వారికి అంత వాటా

- సెప్టెంబర్ 27న హన్మకొండలో భారీ బహిరంగ సభ
-- బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పిలుపు





హన్మకొండ సెప్టెంబర్ 18 "ఎవరి కులం ఎంతో.. వారికి అంత వాటా" అనే నినాదంతో ఈ నెల 27న హన్మకొండ హంటర్‌రోడ్డులోని డీ-కన్వెన్షన్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ వివరాలను వెల్లడించారు.మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ బహిరంగ సభకు ప్రజలు, మేధావులు, విద్యార్థులు, సామాజికవేత్తలు, వివిధ కుల సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.
సభకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్, జర్నలిస్ట్ తెలంగాణ విఠల్, పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర ముదిరాజ్ తదితరులు హాజరవుతారని తెలిపారు.సామాజిక న్యాయం, జనాభా ప్రాతిపదికన వాటా వంటి అంశాలపై చర్చకు ఈ సభ వేదికగా నిలవనుందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు సభకు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.విలేకరుల సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి పొదిల సాయిబాబా, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మేకల సుమన్, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రదండి దేవేందర్, జిల్లా కో-కన్వీనర్, మాజీ జెడ్పీటీసీ జోగుల సమ్మన్న, భీమనాధుని సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్, మాదిగ జాగృతి సంఘం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీతో పాటు జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు పుల్ల అశోక్, శీలపాక హరీష్, మట్టెవాడ కుమార్, గుండ్ల ఓంకార్, శనిగరపు సంపత్, బచ్చల చిరంజీవి, మిట్టపల్లి కుమారస్వామి, బండారి దశరథం, కొమ్ముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మమతా బెనర్జీ మద్దతు తర్వాత..

## కాంగ్రెస్ నందిగ్రామ్ అభ్యర్థి అరెస్ట్





కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు తమ వర్గం మద్దతు ఇస్తుందని మాజీ సీఎం మమతా బెనర్జీ శుక్రవారం ప్రకటించారు. అయితే ఆ తర్వాత కొన్ని గంటల్లోనే పాత కేసులో కాంగ్రెస్ అభ్యర్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2007లో నందిగ్రామ్ భూసేకరణ వ్యతిరేక నిరసనల సమయంలో జరిగిన ఒక హత్య కేసుకు సంబంధించి మిలన్ ప్రధాన్‌ను అరెస్ట్ చేసినట్లు తెలుస్తున్నది.

కాగా, అక్టోబర్ 6న జరుగనున్న నందిగ్రామ్ ఉప ఎన్నికల్లో మమతా బెనర్జీ పోటీ చేయవచ్చన్న ఊహాగానాలు తొలుత వెల్లువెత్తాయి. అయితే ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం ఆరోపణలకు సంబంధించి 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేయడంతో ఉద్యోగాన్ని కోల్పోయిన నందిగ్రామ్‌కు చెందిన ఉపాధ్యాయురాలు సంచితా ప్రధాన్ డేను తమ అభ్యర్థిగా మమతా నేతృత్వంలోని టీఎంసీ వర్గం ప్రకటించింది. రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత ఉన్న నందిగ్రామ్ స్థానం నుంచి పోటీకి దిగిన ఆ అభ్యర్థిని షాక్ ఇచ్చారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సువేందు అధికారితో సమావేశమైన తర్వాత తన అభ్యర్థిత్వాన్ని సంచితా ప్రధాన్ డే ఉపసంహరించుకున్నారు.

మరోవైపు మమతా బెనర్జీ శుక్రవారం దీనిపై స్పందించారు. నందిగ్రామ్‌లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు తన మద్దతును ప్రకటించారు. నందిగ్రామ్ నుంచి తమ వర్గం తరుపున మరో అభ్యర్థిని నిలబెట్టబోమని మమతా బెనర్జీ తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'మేము పోరాడటానికి సిద్ధంగా ఉన్నాం. భారతదేశం నుంచి బీజేపీ వెళ్లిపోవాలని నేను కోరుకుంటున్నా. మా పూర్తి సంఘీభావం ఇండియా కూటమికే. ఇండియా కూటమిని బలోపేతం చేసే సందేశం బెంగాల్ నుంచే మొదలవ్వాలి' అని మీడియాతో అన్నారు.

అలాగే కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గురువారం తనకు ఫోన్ చేశారని, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇండియా కూటమికి మద్దతు సందేశాన్ని పోస్ట్ చేసినట్లు మమతా బెనర్జీ వివరించారు. అయితే కాంగ్రెస్‌కు ఆమె మద్దతు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆ పార్టీ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌ను పాత కేసులో పోలీసులు అరెస్ట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

# దమ్మపేటలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



దమ్మపేట, సెప్టెంబర్ 18 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి దమ్మపేట మండల కేంద్రంలో గిరిజన, ఆదివాసీ నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో వారికి జరిగిన మేలును ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి గిరిజనులు అందరూ సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రూప్ సింగ్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, ఊప సర్పంచ్ ముత్తిన రామకృష్ణ, గిరిజన యూత్ నాయకులు జారే రామకృష్ణ, పాయం ప్రవీణ్, మండల సీనియర్ నాయకులు దారా యుగుందర్, మండల ఊపాధ్యక్షులు గాజుబోయిన యేసుబాబు, నియోజకవర్గ యూత్ మాజీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు,కొత్త చట్టాలను పరిశీలించండి
మండల మాజీ యూత్ అధ్యక్షుడు మండవ సత్యనారాయణ, అబ్దుల్ జిన్న, వెలుగోటి మహేష్, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రావూరి వీరయ్య, వార్డు సభ్యులు దారా రాము, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బిసి మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు కాంతారావు, బండి ప్రసాద్, దండబత్తుల కాంతారావు, కౌలూరి నాగార్జున, కుంట ఏడుకొండలు, మీడియం సురేష్, ఇటిక సంతోష్, మడిపల్లి పోలరావు, మచ్చల వెంకటేష్, గుర్రం వెంకటరామయ్య, బేతి విరస్వామి, మారుతీ మహా లక్ష్మయ్య, చిక్కాల రవీంద్ర, తోట శ్రీను, రావుల లక్ష్మణ్, నరేంద్ర, పాయం సంతోష్, మెచ్చు వెంకట్, ఎల్కమ్ నరేంద్ర పాల్గొన్నారు.

# ముప్పారంలో టర్కీ ప్రతినిధుల పర్యటన

- భారత విద్యా విధానంపై అధ్యయనం.. గ్రామీణ విద్యా వ్యవస్థపై ప్రత్యేక పరిశీలన
- కస్తూర్బా పాఠశాల పనితీరుపై టర్కీ బృందం సంతృప్తి
- గ్రామ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులపై సర్పంచ్‌తో చర్చ



ప్రతినిధి ధర్మసాగర్ : భారతదేశంలోని విద్యా విధానం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థ అమలు తీరు, విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, ప్రభుత్వ పాఠశాలల పనితీరును అధ్యయనం చేయడమే లక్ష్యంగా టర్కీ దేశ ప్రతినిధుల బృందం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామాన్ని శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా ముప్పారం గ్రామ సర్పంచ్ రేణుక టర్కీ ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందానికి ఘన స్వాగతం పలికి సన్మానించారు.
?? ముప్పారం విశిష్టతను చాటిన గ్రామ సమాచార దర్శినిటర్కీ ప్రతినిధులకు ముప్పారం గ్రామ చరిత్ర, ప్రత్యేకతలు, అభివృద్ధి ప్రస్థానం, సంక్షేమ కార్యక్రమాలు, గ్రామంలో అమలవుతున్న ప్రజా సేవలు తదితర వివరాలను తెలియజేస్తూ రూపొందించిన 'గ్రామ సమాచార దర్శిని ని సర్పంచ్ రేణుక అందజేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతినిధులకు వివరించారు.

### విద్యా విధానంపై లోతైన పరిశీలన

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు విద్యను చేరువ చేసే విధానం, పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, బాలికల విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యత తదితర అంశాలపై టర్కీ ప్రతినిధులు ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. భారత విద్యా వ్యవస్థలో గ్రామీణ పాఠశాలల పాత్రను ప్రత్యక్షంగా పరిశీలించడంలో భాగంగానే ముప్పారం పర్యటన చేపట్టినట్లు తెలిపారు.

### కస్తూర్బా పాఠశాలపై టర్కీ బృందం సంతృప్తి

పర్యటనలో భాగంగా ముప్పారం కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ప్రతినిధుల బృందం పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా పురోగతిని పరిశీలించింది. కస్తూర్బా పాఠశాల పనితీరు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై టర్కీ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

### గ్రామాభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చ

విద్యతో పాటు ముప్పారం గ్రామ ఔన్నత్యం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల అవసరాలు, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలపై సర్పంచ్ రేణుకతో ప్రతినిధులు చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, అభివృద్ధి రెండూ సమాంతరంగా కొనసాగాల్సిన అవసరంపై అభిప్రాయాలను పంచుకున్నారు.

### విద్యా అధ్యయనానికి ముప్పారం వేదికగా




టర్కీ ప్రతినిధుల పర్యటనతో ముప్పారం గ్రామం అంతర్జాతీయ విద్యా అధ్యయన బృందానికి ఆతిథ్యమివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామీణ విద్యా వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ స్థానిక పరిస్థితులు, పాఠశాలల పనితీరు, విద్యార్థులకు అందుతున్న అవకాశాలను తెలుసుకోవడం ఈ పర్యటనలో ప్రత్యేకతగా నిలిచింది.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో పిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బాలరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, డీఈఓ రాజుగౌడ్, ఎంపీడీవో అనిల్‌కుమార్, కస్తూర్బా ఎస్ఓ మాధవి, జీసీడీఓ రాధ, ముప్పారం గ్రామ కార్యదర్శి ఆకారపు సురేష్, గ్రామ విలేజ్ క్యాబినెట్ బాధ్యులు వెల్దండి శ్వేత తదితరులు పాల్గొన్నారు.



# ఆరు నెలల్లో వెయ్యికోట్లు

'పుష్ప' ఫ్రాంచైజీ, యానిమల్, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ఒకే ఏడాది వేలకోట్ల వసూళ్లు రాబట్టి సినీ సామ్రాజ్యానికి క్వీన్‌గా అవతరించింది రష్మిక మందన్న. ఇక ఏ హీరోయిన్‌కైనా ఈ స్థాయి ట్రాక్ రికార్డు కష్టమే అని అంతా అనుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి మలయాళ భామ మమితాబైజు ఊడిపడింది. అర్నెల్ల క్రితం ధనుష్‌తో ఆమె నటించిన 'కర' సినిమా పెద్దగా ఆడలేదు. కానీ 50కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక అక్కడ్నుంచి మొదలైంది మమితాబైజు

ప్రదీప్ రంగనాథ్‌తో ఆమె నటించిన 'డ్యూడ్' సినిమా వందకోట్ల వసూళ్లు రాబట్టింది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి నటించిన 'జననాయగన్' 300కోట్లు, రీసెంట్‌గా విడుదలైన మలయాళ చిత్రం 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' చిత్రం 300కోట్లు, సూర్య తాజా బ్లాక్‌బస్టర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో 260కోట్లు.. ఇలా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే తన సినిమాల వసూళ్లతో వెయ్యికోట్ల మార్క్‌ని దాటేసింది మమితా బైజు. ఆమె నటించిన మూడు సినిమాలు వరుసగా 200కోట్ల వసూళ్లు రాబట్టడం విశేషం

# షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమా సెట్స్ నుంచి ఫొటోలు లీక్..



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'కింగ్' చిత్రానికి సంబంధించిన షూటింగ్ స్పాట్ ఫొటోలు నెట్టింట లీకై సంచలనం సృష్టిస్తున్నాయి. సుజయ్ ఘోష్ దర్శకత్వంలో, సిద్ధార్థ్ ఆనంద్ పర్యవేక్షణలో అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. అయితే, ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే ఎప్పటికప్పుడు చిత్ర యూనిట్‌కు సంబంధించిన స్టిల్స్ లీక్ కావడం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీశీజఙవం 'కింగ్' సినిమాలో షారుఖ్ ఖాన్ సరసన దీపికా పదుకొణె నటిస్తుండగా, ఆయన కూతురు సుహానా ఖాన్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని కీలక యాక్షన్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్ మరియు కార్ ఛేజ్ సన్నివేశాల తాలూకు ఫొటోలు, అలాగే షారుఖ్ ఖాన్ రగ్గడ్ అండ్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ సోషల్ మీడియాలో లీకై వైరల్ అయ్యాయి. సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న తరుణంలో ఇలా వరుసగా సెట్ ఫొటోలు బయటకు రావడం పట్ల చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తుంటే, ఇలాంటి లీక్స్ వల్ల సర్ప్రైజ్ ఎలిమెంట్స్ మిస్ అవుతున్నాయని ఫ్యాన్స్ కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత వరకు ఆ ఫొటోలను షేర్ చేయవద్దని మేకర్స్ సోషల్ మీడియా యూజర్లను కోరుతున్నారు.

# 'జాంబీ రెడ్డి 2' నుంచి రియల్ స్టార్ ఫస్ట్ లుక్ రిలీజ్!

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జాంబీ రెడ్డి 2' నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన ఉపేంద్ర ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్టర్ తెగ వైరలవుతోంది. ప్రపంచాన్ని తలకిందులు చేసేందుకు రియల్ స్టార్ సిద్ధమవుతున్నారంటూ చిత్రబృందం విడుదల చేసిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు వెండితెరపై ఎన్నడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతార్‌లో ఉపేంద్ర కనిపించబోతున్నారని మేకర్స్ తెలిపారు. ఆయన పాత్రలో కనిపించే మ్యాడ్‌నెస్, మరియు మాస్ కలగలిసిన సరికొత్త ఫ్లేవర్ ప్రేక్షకులను ఖచ్చితంగా షాక్‌కు గురిచేసేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది. సూపర్‌హీరో తేజ సజ్జాతో కలిసి ఉపేంద్ర స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఈ సినిమాకు ప్రధాన హైలైట్ కానుంది. వీరిద్దరి కలయికలో వచ్చే మాస్ రచ్చ ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రస్తుతం సర్వత్ర నెలకొంది. మొత్తానికి 'జాంబీ రెడ్డి 2' తో రాబోతున్న ఈ నెక్స్ట్ లెవెల్ మ్యాడ్‌నెస్ కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.




# హీరో సుహాస్‌పై వర్ణ వివక్ష విమర్శలు..



గ్లామర్ ప్రపంచమైన సినిమా రంగంలో టాలెంట్ ముఖ్యం కానీ రంగు, రూపాలు కాదనే విషయం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా 'మండాడి' సినిమా సక్సెస్ ఈవెంట్‌లో ఆ చిత్ర దర్శకుడు చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో సంచలనం సృష్టించాయి. తన సినిమాలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అవమానాల గురించి ఆ దర్శకుడు ప్రస్తావించారు.

సుహాస్ నల్లగా ఉన్నాడంటూ కొందరు తీవ్రమైన కామెంట్లు చేశారని, తన సొంత ఊర్లోనూ రంగును బేస్ చేసుకుని కొందరు ఎద్దేవా చేశారని సుహాస్ ఎమోషనల్ అయిన విషయాన్ని ఆ డైరెక్టర్ గుర్తుచేసుకున్నారు. తమిళనాడు వంటి ప్రాంతాల్లో రంగు ఆధారంగా వివక్ష చూపించరని, ఏ నటుడిని వారి కలర్ ఆధారంగా అంచనా వేయకూడదని ఆయన పేర్కొన్నారు

# ఏడుగురు మహిళల సరదా ట్రిప్..

## హ్యాపీ జర్నీ' మూవీ రివ్యూ!




ట్రావెల్ నేపథ్యంలో తెలుగు తెరపై ఎన్నో చిత్రాలు వచ్చి ప్రేక్షకులను అలరించాయి. అయితే, విభిన్న వయసులు, భిన్నమైన మనస్తత్వాలు కలిగిన ఏడుగురు మహిళలను ఒకే ప్రయాణంలో కలుపుతూ.. వారి జీవితాల్లోని కష్టసుఖాలు, సరదా క్షణాలు మరియు భావోద్వేగాలను వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నమే 'హ్యాపీ జర్నీ'. అభిరామ్ నాయుడు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గుత్తా ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై బాలాజీ గుత్తా, కౌశిక్ రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రంలో అన్నపూర్ణమ్మ, ఆమని, ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జినీషా అలిశెట్టి, రూపా శ్రీనివాస్, సునైనా తదితరులు ప్రధాన పాత్రల్లో నటించగా.. వంశీ, రవి శివతేజ కీలక పాత్రలతో నవ్వులు పంచారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు రాగా సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం.గోవింద్ (వంశీ), అప్పారావు (రవి శివతేజ) కలిసి ఒక ట్రావెల్ కంపెనీని నిర్వహిస్తుంటారు. అయితే వ్యాపారం నష్టాల బారిన పడటంతో దాన్ని లాభాల బాట పట్టించేందుకు ఒక వినూత్న ప్లాన్ వేసి, ఏడుగురు మహిళలను ఉచితంగా ఫ్రాన్స్ ట్రిప్‌కు తీసుకెళ్లాలని నిర్ణయించుకుంటారు. ఈ ట్రిప్‌లో జీవితాన్ని తన శైలిలో పరిమితులు లేకుండా ఆస్వాదించాలనుకునే వృద్ధురాలు సావిత్రి (అన్నపూర్ణమ్మ), ఓ మంత్రి భార్య చాముండేశ్వరి (ఆమని), భర్తతో విడాకుల సమస్యల కారణంగా తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్న నయన (జినీషా అలిశెట్టి), ఎప్పుడూ తన అల్లుడి గొప్పతనం గురించి ప్రస్తావించే శ్రీలత (ఝాన్సీ), ప్యారిస్‌లో నివాసం ఉంటున్న నిఖిల్ (పృథ్వీ)తో పెళ్లి నిశ్చయమైనా ఆ బంధంపై స్పష్టత లేని తన్వి (పాయల్ రాధాకృష్ణ), సోషల్ మీడియా ద్వారా పరిచయమైన బాయ్‌ఫ్రెండ్‌ను కలవడానికి ప్యారిస్ వచ్చిన విహన (రూపా శ్రీనివాస్), ప్రతి చిన్న విషయానికి విపరీతంగా భయపడే దివ్య (సునైనా) పాల్గొంటారు. ఇలా విభిన్న నేపథ్యాలున్న వీరంతా ఫ్రాన్స్‌లో అడుగుపెట్టాక చేసే హడావుడి, చిన్న చిన్న సరదా గొడవలు ప్రేక్షకులను నవ్విస్తాయి. అయితే అనూహ్యంగా దివ్య కనిపించకుండాపోవడంతో కథలో కీలక మలుపు తిరుగుతుంది. అసలు గోవింద్ వీళ్లందరికీ ఉచితంగా ఫ్రాన్స్ ట్రిప్ ఎందుకు ఏర్పాటు చేశాడు? దివ్య ఏమైంది? చివరికి ఈ ఏడుగురి జీవితాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయి? అన్నదే మిగతా చిత్ర కథ

# 'ది ప్యారడైజ్' చిత్రానికి మరో టైటిల్ పెట్టాల్సి వస్తే అది 'సమ్మక్క' : నాని



నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్' (ɾష్టవ ౹ఖతీుఃఅంవ). ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్.

అయితే ప్రమోషన్స్‌లో భాగంగా కథనాయకుడు నాని ఈ సినిమా టైటిల్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. నాని మాట్లాడుతూ.. ఒకవేళ తమ సినిమాకు 'ది ప్యారడైజ్' కాకుండా వేరే ప్రత్యామ్నాయ శీర్షిక పెట్టాల్సి వస్తే మాత్రం ఖచ్చితంగా 'సమ్మక్క' అనే టైటిల్ సరిగ్గా సరిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నాని చేసిన ఈ వ్యాఖ్యలు సినిమా సర్కిల్స్‌లో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే సమ్మక్క అనేది నాని తల్లి పాత్ర పేరు అని తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాలి. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. భారీ తారాగణంతో వస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.